**సాగర్ బోర్ వెల్స్**

సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.
సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్
గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి
బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ
ఫోన్ :7981075683, 9652246869

# రాజధాని వార్తలు
RAJADHANI VARTALU

For advertisements Call @
9985253306
9440662699

అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 130, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక(Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 గురువారం, 26-10-2023

9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

## సాక్షులను ప్రభావితం చేస్తారనే...

జగన్ మోహన్ రెడ్డి కేసుల్లో క్విడ్ ప్రోకో జరిగిందన్న ఆరోపణలు నేటికీ ఋజువు కాలేదు. కానీ కేసు విచారణకు రాకముందు అంటే ఛార్జ్ షీట్ ఫైల్ చేయకముందే అయనకు బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేస్తారని బెయిలు ఇవ్వలేదు. వెంటనే బెయిలు రాకుండా అడ్డుకొనేందుకు ఒకదాని తర్వాత ఒకటి మొత్తం 11 చార్జిషీట్లు వేసి ఏకంగా 16 నెలలపాటు జైల్లో పెట్టారు. ఇప్పుడు చంద్రబాబునాయుడు విషయంలో కూడా సాక్షులను ప్రభావితం చేస్తారనే కారణంతోనే కదా బెయిలు మంజూరు చేయనిది. ఇద్దరికీ బెయిలు రాకపోవడానికి కారణాలు ఒక్కటే! మరి జగన్ కేసులో సరైనదే అయినప్పుడు ఇప్పుడు అన్యాయం ఎలా అవుతుంది? అప్పుడు జగన్ కేవలం ఎంపీ మాత్రమే! కానీ సీబీఎన్ 14ఏళ్లపాటు సీఎం, పైగా అన్నీ నేనే నేనే అని చెప్పు కుంటారు కదా! సాక్షులను ప్రభావితం చేసే అవకాశం జగన్ కన్నా చంద్రబాబుకే ఎక్కువగా ఉంటుంది. పైపెచ్చు ఆయనే పదే పదే తనను ఎవరూ ఏమీ చేయలేరు ఏం పీక్కుంటారో పీక్కోండి అని కూడా అన్నారు కదా! దీని వెనుక సాక్షులను ప్రభావితం చేయగలననే ధీమా ఉందనే అభిప్రాయం సీఐడీ అధికారులకు కలుగక మానదు.. వారి జాగ్రత్తలో వారు ఉండక తప్పదు! 17A ప్రకారం గవర్నరు అనుమతి లేకుండా తనని సీఐడీ అధికారులు ఎత్తుకుని పోకూడదు, జడ్జి రిమాండ్ కు పంపకూడదు అని మాట్లాడే చంద్రబాబు కు అసలు ఆ గవర్నరే రాజ్యాంగపరంగా సీఎంకు కూడా పై అధికారి అని తెలియదా? విచారణకు అవసరమైతే న్యాయస్థానంకు కావాల్సిన అనుమతి గవర్నర్ ఇస్తారని తెలుసు కదా,.. అయినప్పటికీ సాంకేతికపరమైన అంశాలపై దింపుడు కళ్లెం ఆశతో కోట్లు తగలెయ్యడం అమాయకత్వమే అవుతుంది. లేదా డబ్బుతో ఏమైనా చేయగలననే అహంకారం అయినా అయి ఉండాలి! ఈవారంలోనే కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివ కుమార్ కేసులో కూడా 17%ూ% ద్వారా ఆయనపై జరగాల్సిన న్యాయ విచారణను అడ్డుకోలేమని తాజా తీర్పుతో తేల్చేసింది! సెక్షన్ 409 తనకు వర్తించదని మరో వాదం తెర మీదకు తెచ్చారు. అది చెప్పాల్సింది మీరు కాదు .. గౌరవ కోర్టు వారు. Criminal breach of trust by Public servant, or by banker, merchant or agent,.,. Whoever being in any manner entrusted with property shall be liable to fine etc..! మరి సీఎం పబ్లిక్ సర్వెంట్ అయినప్పుడు ప్రజల ఆస్తికి కస్టోడియన్ గా ఉన్నప్పుడు దుర్వినియోగం జరిగితే బాధ్యత వహించాల్సిన అవసరం లేదా? సెల్ ఫోన్లతో సహా సర్వం మీరే స్వయంగా కనిపెట్టినప్పుడు ఈ మాత్రం రాజ్యాంగపరమైన అంశం మీకు తెలియదా!? తెలుసు! కానీ ప్రజలంటే మీకు అలుసు ఓ చులకన భావం!! ఇదే మీ సర్వ అరిష్టాలకూ ఏకైక కారణం!

ఇకనైనా మారండి చంద్రబాబు !
భూమి మీద నడవండి!
వాస్తవ లోకంలోకి రండి!
జగన్ పై నిందలు ఆపండి!
ప్రజాభిప్రాయం గౌరవించండి!
అహంకారం తగ్గించుకోండి!!

-మాదిరెడ్డి శ్రీనివాస రెడ్డి

Ayurvedic Consultation Dr. Viswanath
9 3 9 3 9 9 0 1 3 8

# మళ్లీ గెలవడం అందరికీ సాధ్యం కాదు!

- **మళ్లీ గెలవడం అందరికీ సాధ్యం కాదు!**
- **చంద్రబాబు రిచర్డ్ నిక్సనూ కాదు, కరుణానిధి అంతకన్నా కాదనే సోయి లేని టీడీపీ**
- **వైయస్ఆర్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి**

అమరావతి: ఒక దేశ అత్యున్నత పదవికి మొదటిసారి పోటీపడి ఓడిపోయాక ఏడెనిమిదో లేదా పదిపదిహేనేళ్లకో మరోసారి ప్రయత్నించి సఫలమయ్యే రాజకీయ నాయకులు కొద్ది మందే ఉంటారు. ఈ విషయంలో ఉదాహరణలు మొదటగా అత్యున్నత ప్రజాస్వామ్య దేశంలో పరిగణించే అమెరికా నుంచి తీసుకుందాం. ప్రపంచ ప్రఖ్యాత అమెరికా అధ్యక్షుడు డ్వైట్ డి.ఐజనవర్ హయాంలో (1953-61) ఎనిమిదేళ్లు ఉపాధ్యక్షుడిగా ఉన్న అంతకన్నా ప్రసిద్ధ నేత రిచర్డ్ ఎం నిక్సన్ గురించి చెప్పుకోవాలి. ఉపాధ్యక్ష పదవి ముగిసే సమయంలో అధ్యక్ష పదవికి రిపబ్లికన్ పార్టీ టికెట్ సునాయాసంగా సంపాదించారాయన. అయితే, కొత్త తరానికి, మార్పునకు అవకాశం ఇవ్వాలనే నినాదంతో డెమొక్రాటిక్ టికెట్ పై అధ్యక్ష బరిలోకి దిగారు 43 ఏళ్ల మసాచూసెట్స్ సెనెటర్ జాన్ ఎఫ్ కెనడీ. హేండ్సమ్ నేతగా పేరున్న కెనడీ చేతిలో నిక్సన్ అతి స్వల్ప తేడాతో ఓడిపోయారు. 1960 నవంబర్ 8 అధ్యక్ష ఎన్నికల్లో విజేత కెనడీకి 3,42,20,984 ఓట్లు (49%) పోలవగా, నిక్సన్ కు 3,41,08,157 ఓట్లు (49.55%) లభించాయి. అంటే ఇద్దరు అభ్యర్థుల మధ్య తేడా కేవలం 1,12,827 ఓట్లు మాత్రమే. ఎలక్టొరల్ కాలేజీ ఓట్లను పక్కనబెడితే, పాప్యులర్ ఓట్లలో ఇంత తక్కువ ఆధిక్యం సంపాదించింది అమెరికా చరిత్రలో కెనడీ ఒక్కరే. ఎనిమిదేళ్ల ఉపాధ్యక్ష పదవి తర్వాత ప్రెసిడెంట్ కావడానికి ప్రయత్నించిన నిక్సన్ తొలి ప్రయత్నంలో ఇలా ఓడిపోయారు. కాని రెండేళ్ల తర్వాత 1962 నవంబర్ ఎన్నికల్లో ఆయన తన సొంత రాష్ట్రం కాలిఫోర్నియా గవర్నర్ పదవికి పోటీచేసి ఓడిపోయారు. కనీసం గవర్నర్ పదవిని కూడా దక్కించుకోలేకపోయిన నిక్సన్ రాజకీయ జీవితం ఇక ముగిసినట్టేనని రాజకీయ పరిశీలకులు భావించారు. (అసలు అధ్యక్ష పదవికి పోటీపడిన అభ్యర్థి గవర్నర్ పదవిని ఆశించడం ఈరోజుల్లో జరగదు.) పట్టువదలని విక్రమార్కుడిలా తొలుత రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వాన్ని సంపాదించిన నిక్సన్ 1968 నవంబర్ అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రాటిక్ అభ్యర్థి, నాటి ఉపాధ్యక్షుడు అయిన హ్యూబర్ట్ హంఫ్రీని ఓడించి 50 ఏళ్ల వయసులో అమెరికా అధ్యక్షుడయ్యారు. నిక్సన్ తర్వాత అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఒకసారి ఓడిపోయిన ఏ నాయకుడూ మళ్లీ ఎన్నికల్లో గెలవ లేదు. ఈ రికార్డు ప్రస్తుతానికి నిక్సన్ పేరు మీదే నిలిచి ఉంది. 2016 అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించి, మరుసటి ఎన్నికల్లో (2020) ఓడిపోయారు డొనాల్డ్ ట్రంప్. ఒకవేళ ఆయనకు ఈసారి కూడా రిపబ్లికన్ టికెట్ లభించి, 2024 నవంబర్ అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధిస్తే- నిక్సన్ రికార్డును ట్రంప్ పగలగొట్టినట్టవుతుంది.

### మొరార్జీకి రెండుసార్లు తప్పిపోయిన ప్రధాని పదవి 1977లో దక్కింది!

భారత తొలి ప్రధాని పండిత నెహ్రూ కన్నా వయసులో ఐదున్నరేళ్లు చిన్నవాడైన సీనియర్ కాంగ్రెస్ నేత, నాటి బొంబాయి మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి అయిన మొరార్జీ దేశాయి గారు 1960ల్లో ప్రధాని పదవి కోసం రెండుసార్లు ప్రయత్నించారు. 1964 మేలో నెహ్రూ జీ కన్నుమూశాక ఆయన వారసుడు కావడానికి కాంగ్రెస్ పార్టీమెంటరీ పార్టీ (సీపీపీ) నాయకత్వం కోసం మొరార్జీ పోటీపడినప్పటికీ ఆయన కన్నా జూనియర్ అయిన లాల్ బహదూర్ శాస్త్రికి ఆ అవకాశం దక్కింది. 1966 జనవరిలో శాస్త్రీజీ హఠాన్మరణం తర్వాత ప్రధాని పదవి ఆశిస్తూ- సీపీపీ నాయకత్వానికి మొరార్జీ పోటీపడగా, పార్టీ సంస్థాగత నాయకత్వం (సిండికేట్) మద్దతు పుష్కలంగా ఉన్న నెహ్రూజీ కుమార్తె ఇందిరా గాంధీకి మెజారిటీ కాంగ్రెస్ ఎంపీల మద్దతు లభించింది. ఇలా రెండో ప్రయత్నంలో కూడా గుజరాతీ నేత దేశాయి ఓడిపోయారు. చివరికి 1977 పార్లమెంటు ఎన్నికల్లో జనతాపార్టీ అధ్యక్షుడిగా ఉన్న మొరార్జీ గుజరాత్ నుంచి లోక్ సభకు ఎన్నికయ్యారు. అంతేగాక ఈ పార్టీ పార్లమెంటరీ పార్టీ నేతగా ఏకగ్రీవంగా ఎన్నికై 81 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి పీఠమెక్కారు. వాస్తవానికి కొత్తగా ఎన్నికైన జనతా ఎంపీల్లో మెజారిటీ సభ్యుల మద్దతు సీనియర్ దళిత నేత బాబూ జగ్జీవన్ రామ్ కు ఉన్నప్పటికీ, ఎమర్జెన్సీలో ఆయన కేంద్ర మంత్రిగా ఉన్నారనే కారణంతో లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్, ఇతర సీనియర్లు మొరార్జీని ప్రధానిని చేయాలని నిర్ణయించారు. వారి అభిప్రాయం మొరార్జీకి కలిసొచ్చింది. ఇక సీఎం పదవిని వరుసగా దాదాపు 7 ఏళ్లు నిర్వహించిన నేతల విషయానికి వస్తే- తమిళనాడు మాజీ సీఎం ఎం.కరుణానిధి గుర్తుకొస్తారు. 1969-76 మధ్య దాదాపు ఏడేళ్లు సీఎంగా ఉన్న ఈ డీఎంకే అధినేత 13 ఏళ్లు ప్రతిపక్షంలో ఉన్నారు. చివరికి 1989 జనవరి ఎన్నికల్లో డీఎంకే ఘనవిజయంతో ఆయన ముఖ్యమంత్రి పదవి దక్కించుకున్నారు. గత నాలుగున్నరేళ్లుగా ప్రతిపక్ష నేతగా ఉన్న మాజీ సీఎం చంద్రబాబు నాయుడు గారు మళ్లీ 2024లో సీఎం అవుతారని కొందరు టీడీపీ నేతలు కలలగంటున్నారు. ఆంధ్రప్రదేశ్ లో వాస్తవ రాజకీయ పరిస్థితులు చూడ నిరాకరిస్తున్న బాబు గారి అభిమానులు గమనించాల్సిన నిజం ఏమంటే-సుదీర్ఘ చరిత్ర ఉన్న డీఎంకేకు, ఫార్టీ ఇయర్స్ తెలుగుదేశం పార్టీకి ఎలాంటి పోలిక లేదు. ప్రజా ఉద్యమాల్లో రాటుదేలిన పోరాట యోధుడు, గొప్ప రచయిత అయిన కరుణానిధికి, కుప్పం ఎమ్మెల్యే నారా వారికి మధ్య పోల్చదగిన ఎలాంటి ఉమ్మడి రాజకీయ లక్షణాలు లేవు.

ఈ నేపథ్యంలో టీడీపీ అభిమానులు, బాబు భజనపరులు వచ్చే ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ గెలుపుపై ఎలాంటి ఆశలు పెట్టుకోకపోవడమే వారి ఆరోగ్యానికి మేలు.

For Ad. call us at 9440662699



తుళ్లూరు మండలం రాయపూడి లో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్...

## బాబు అవినీతి చేయలేదని భువనేశ్వరి తిరుమలలో చెప్పగలరా ?

- **వైయస్ఆర్ సీపీ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ సూటి ప్రశ్న**

విజయవాడ: చంద్రబాబు అవినీతికి పాల్పడలేదని తిరుమల వేదికగా నారా భువనేశ్వరి చెప్పగలరా..? అని వైయస్ఆర్ సీపీ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ ప్రశ్నించారు. శ్మశానం వద్ద కూర్చొని, ఎవరు చనిపోయినా వాళ్లు చంద్రబాబు కోసమే చనిపోయారని టీడీపీ వాళ్లు లెక్కలు రాసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ..

టీడీపీ పిలుపునకు ప్రజల నుంచి స్పందన కరువైందన్నారు. స్కిల్ స్కామ్‌లో అన్ని ఆధారాలతోనే చంద్రబాబును సీఐడీ అరెస్టు చేసిందని చెప్పారు. ఆధారాలన్నీ బలంగా ఉన్నాయి కాబట్టే కోర్టు కూడా బాబుకు రిమాండ్ విధించిందన్నారు.

తెలుగుదేశం పార్టీకి పవన్ కల్యాణ్ దత్తపుత్రుడు తాము మొదటే చెప్పామని, పవన్ స్వలాభం కోసం దేనికైనా సిద్ధమవుతాడన్నారు. తెలుగుదేశం, జనసేన కలిసి ఎక్కడ ఎన్ని సమావేశాలు పెట్టుకున్నా ఒరిగేదేమీ ఉండదన్నారు. పవన్, చంద్రబాబు, లోకేష్‌ని ప్రజలు చిత్తు చిత్తుగా ఓడిస్తారన్నారు.






# రాజధాని వార్తలు

## అభివృద్ధి కంటే సంక్షేమమే ఎక్కువ...

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కంటే రికార్డు స్థాయిలో సంక్షేమం చేస్తోందని చెప్పాలి. చాలా మంది అక్షరాస్యులు, ఉద్యోగులు, వ్యాపార వర్గాలు , కొంతమంది ఆర్థికంగా బలహీనంగా ఉన్న అట్టడుగు వర్గాల ప్రజల అభిప్రాయం గా చూడవలసిందే. ఐతే పాఠశాలలకు నాడు నేడు వంటి కొన్ని సంక్షేమ పథకాల విషయంలో ఇది ప్రశంసనీయమ్. అలాగే %ఎంతీ% ఆరోగ్య శ్రీ ద్వారా ఆరోగ్య సంరక్షణ స్కీం బావుందని చెప్పవచు. చాలా మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను ఇవ్వడం ద్వారా విద్యను ప్రోత్సహిస్తుంది ప్రభుత్వం. కానీ ఇసుక పాలసీ విషయంలో గత ప్రభుత్వం కంటే ఇసుక లభ్యత ఖరీదు గా ఉంది. దీనిపై ప్రభుత్వ వర్గాలు దృష్టి పెట్టాలి. ఇక మద్యం మాత్రం గత ప్రభుత్వాల కంటే ఖరీదుగా ఉంది.

కులాల సామాజిక ఇంజినీరింగ్ ద్వారా వివిధ వ్యక్తులకు చాలా పోస్టులు ఇవ్వడం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ప్లస్‌గా కనిపిస్తోంది. ఉపాధి విషయానికొస్తే రాష్ట్రంలోని 12 లక్షల మందికి పైగా గ్రాడ్యుయేట్లు ప్రతి ఏటా జాబ్ కొరకు ఎదురు చూస్తోన్న పరిస్థితి. హైదరాబాదు లేదా బెంగళూరులో లేదా ఇంకా వేరే రాష్ట్రం లో ఉద్యోగాలను వెదుక్కునే పరిస్థితి ఉంది.ఆంధ్రప్రదేశ్‌లో గత 4 ఏళ్లలో కంపెనీలు రాలేదని యువతో వాపోతోంది.

కానీ ప్రభుత్వమేమో గ్రామ సచివాలయం , వాలంటీర్ ఉద్యోగాల ద్వారా దాదాపు 4 లక్షల ఉ ద్యోగాలు సృష్టించామని ధీమాగా చెప్తోంది. మరి ఎన్నో సాఫ్ట్వేర్ ఉద్యోగాలకు ఇతర రాష్ట్రాలకు పరిస్థితి ఉంది. కాబట్టి ప్రభుత్వం నిరుద్యోగ యువత ఆగ్రహాన్ని చూడాల్సి వస్తుందనేది సత్యం. మొత్తమ్మీద ఏపీ రాష్ట్రంలో అభివృద్ధి కంటే సంక్షేమ కార్యక్రమాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా సమ ప్రాధాన్యం ఇస్తుందని ఆశిద్దాం. లేక పాతే ప్రజల అగ్రహాలను ఎదుర్కోవలసిందే . ..




## Rythu Bharosa Kendram (RBK) - Does it really deserve awards ? - Part 2 Special...

Agri dept administration of AP gave an impression to HCM that most of the seed supplied by private companies is spurious and farmers are being cheated. Impressed on him by stating that seed supply through RBKs is the only solution for spurious seed.

Let us take Maize seed requirement as an example. Maize being cross pollinated crops, farmers depend 100% on market supplies of seeds. Nuzividu, Advanta, Syngenta supplies are popular in Kollipara mandal. There are 15 RBKs in Kollipara mandal and maize seed requirement is about 500 qtls @ 8 kg/ acre.

Instead of Govt. Produced seed, RBKs also kept few of the above brand seeds and they could not sell not even single bag. The reason being the price. Same seed supplied in dealers outlets is cheaper by 20% than RBK supplies. I am surprised to see this situation. RBKs with presence across the state could not establish its own brand or could not get a proper negotiated deal from private agencies, hence the quality seed supply through RBKs is completely defeated.



Same is the situation with Jawar and few other seeds too.

HCM is still under the same impression of seed solution through RBKs and continue to talk about the same. Public representatives are sailing with wind rather than highlighting the issue.

On the count of seed sales, as on date RBKs are failure and they need to work on it before aiming for another award.

## టూరిజనికే మచ్చ - అయినా స్పందించని టూరిజం అధికారులు

ఇబ్రహీంపట్నం: స్థానికంగా ఉన్న కళాశాల విద్యార్థులు, స్కూల్ కి వెళ్లే పిల్లలు, ప్రయాణికులు గ్రామస్తులకు నీడనిచ్చే చెట్టును



కొట్టేయడంతో గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కేవలం తమ బూడిద రవాణా లారీలకు అడ్డు వస్తుందని నెపంతో ఇబ్రహీంపట్నం ఖిల్లా రోడ్డులోని 40 సంవత్సరాల పురాతన చెట్టును కొట్టేయడం దారుణమైన సంఘటనగా పేర్కొంటున్నారు పర్యావరణ పరిరక్షకులు... పర్యావరణాన్ని కాలుష్యం నాశనం చేస్తున్నడమే కాక మరింత వినాసానికి పూనుకోవటంతో ఎన్టిపిఎస్ అధికారులపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

టూరిజం పరిధిలో ఉండి టూరిజంకే మచ్చ లాంటి సంఘటన జరిగిన టూరిజం అధికారులు స్పందించకపోవడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

ఇదే కొనసాగిస్తే బూడిద మాఫియా ధన దాహానికి పచ్చదనం మాయమవటమే కాదు గ్రామ గ్రామాలు సైతం మాయమయ్యే అవకాశం ఉంది.

Post your news at rajadhanivartalu.com

## నిజం గెలవాలని కోరుకుంటే బాబు జీవితంలో బయటకురాలేడు

- చంద్రబాబు కోసమే పవన్ జనసున్నా పార్టీ
- వైయస్ఆర్ సీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొడాలి నాని ధ్వజం

కృష్ణా జిల్లా: నిజం గెలిచింది కాబట్టే చంద్రబాబు జైల్లో ఉన్నాడని, నారా భువనేశ్వరి కూడా నిజం గెలవాలని కోరుకుంటే బాబు జీవితంలో జైలు నుంచి బయటకురాలేడని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొడాలి నాని అన్నారు. చంద్రబాబు సతీమణి భువనేశ్వరి చేపడుతున్న నిజం గెలవాలి యాత్రపై మండిపడ్డారు. కొడాలి నాని మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు కుటుంబమంతా అవినీతి సొమ్ముతో మునిగిపోయిందన్నారు. ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు ఏ స్థితిలో ఉన్నారు.. నారా భువనేశ్వరి ఏ స్థాయిలో ఉందని ప్రశ్నించారు. రెండు ఎకరాలతో ప్రారంభమైన చంద్రబాబు ప్రస్థానం నేడు 2 వేల కోట్ల రూపాయలు దాటిందన్నారు. 40 రోజుల్లో ఢిల్లీ లాయర్లకు రూ.35 కోట్లు ఏ విధంగా ఫీజులు చెల్లించారు..? కష్టపడి పొలం దున్నితే వచ్చిన డబ్బుతోనే రూ.7 కోట్లతో రూపొందించిన బస్సులో యాత్ర చేస్తున్నారా? అని కొడాలి నాని ప్రశ్నించారు.



చంద్రబాబు కోసమే పవన్ కల్యాణ్ జనసున్నా పార్టీ స్థాపించాడని ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. 2019 ఎన్నికల్లోనూ పవన్ వెనుక టీడీపీకి మద్దతుగా ఉన్నాడని, ఇప్పుడు ముసుగు తొలగించాడన్నారు. తండ్రి అరెస్టుతో లోకేష్ పప్పు అని మరోసారి రుజువైందని, ఢిల్లీ పారిపోయి తల్లిని రోడ్లపై తిప్పుతున్నాడని విమర్శించారు.




## సామాజిక న్యాయ బస్సు యాత్ర జయప్రదానికై బలహీన వర్గాల నేతలందరూ సమాయత్తం

**రాజధాని వార్తలు, తాడేపల్లి:** అణచివేత, పీడన, దోపిడీలను ప్రతిఘటించేందుకు, పేదల శ్రామిక వర్గ, నిమ్నకుల దృక్పథాలను మమేకం చేస్తూ, తన నూతన కుల-వర్గ తాత్విక దృక్పథాన్ని ప్రకటించి, నా ఎస్సీలు, నా ఎస్టీలు,నా బీసీలు, నా మైనారిటీలు, నా అగ్రకుల పేదలంటూ, సమాజంలో ఒక నూతన విప్లవానికి నాంది పలికేలా, ఏపీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు, ఈనెల 25 నుండి రెండు నెలలపాటుజరిగే సామాజిక న్యాయ బస్సు యాత్ర జయప్రదానికై బలహీన వర్గాల నేతలందరూ సమాయత్తమవుతున్నామని, ప్రముఖ బీసీ నేత, నవరత్నాలు ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ అంకంరెడ్డి నారాయణమూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. మునుపెన్నడూ ఏ ప్రభుత్వాలు పేదలు,బడుగుల అభ్యున్నతికై ఇంతగా మనసు పెట్టలేదని, అన్ని కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా ఎంతో కొంత మేలు జరిగేలా, డిబిటి విధానంలో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో నేరుగారూ 2.36 లక్షల కోట్లు, విద్య, వైద్యం, వ్యవసాయం వంటి వివిధ రంగాలకు నాన్ డి బి టి విధానములో మరో రూ 2.14 లక్షల కోట్లు కలిపి రూ 4.50 లక్షల కోట్లు, 52 నెలల జగనన్న పాలనలో ప్రజలందరికీ లబ్ధి చేకూరిందన్నారు. ఎస్సీ ఎస్టీలకు కేటాయించిన సబ్ ప్లాన్ నిధులు, ఆయా కులాల ఆర్థిక అభివృద్ధికై ఏర్పరిచిన ఫైనాన్స్ కార్పొరేషన్ల ద్వారా వివిధ సామాజిక తరగతుల సాధికారితకు జగన్ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. మూడు రాజధానులు ఏర్పాటుతో పరిపాలన వికేంద్రీకరణ, కొత్త జిల్లాల ఏర్పాటు, సచివాలయాలు, వాలంటీర్లు, రైతు భరోసా కేంద్రాలు వంటి నూతన వ్యవస్థల వల్ల వొన గూడే ప్రయోజనాలను, ప్రజలకు చేరువైన వైద్య ఆరోగ్య రంగాన్ని,నూతన సంస్కరణలతో పేద, బడుగు వర్గాల బిడ్డల విద్యాభివృద్ధికి దోహదపడేలా ఉన్న విద్యా వ్యవస్థ గురించి, ప్రతి ఇంటికి, ఊరికి,ఆ ప్రాంతానికి జరిగిన మేలును బస్సు యాత్రలో నాయకులు వివరించాలని తెలిపారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక వ్యవస్థలలోను, విద్య, వైద్య,వ్యవసాయ రంగాలలోనూ, వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి ఈ యాత్రలో వివరించాలన్నారు.

40 ఏళ్ల ఇండస్ట్రీ,14 ఏళ్లు సీఎంగా, అన్ని నేనే కనిపెట్టా, అన్నీ నేనే చేసేసా, నేను నిప్పు"నని చెప్పుకునే ప్రతిపక్ష నేత చంద్రబాబు పీకల్లోతు అవినీతిలో కూలిపోయి జైల్లో ఉంటే, అరెస్టు భయంతో ఢిల్లీకి పారిపోయిన లోకేష్ ల కారణంగా దోపిడీ దొంగలు, పెత్తందారుల పార్టీ టిడిపికి దిక్కుతోచని స్థితి ఏర్పడిందన్నారు. ఆ పార్టీ నైతిక బలం హీన దశలో ఉందని, సానుభూతి కోసం నాటకాలు ఆడే దుస్థితిలో దాని నాయకత్వం ఉందన్నారు. రాష్ట్ర ఖజానాకు కన్నం వేసి, ప్రజల్ని పీల్చి పిప్పి చేసేలా పీడించుకు తిన్న టిడిపి పెత్తందారులు, వారి తాబేదారులు- వైసీపీ ప్రభుత్వం, దర్యాప్తు సంస్థలు, కోర్టులు తమను వేధిస్తున్నాయని, ఏపీలో అక్రమాలు,అన్యాయాలు, దౌర్జన్యాలు పెరిగిపోయి, ప్రజాస్వామ్యానికి పెనుముప్పు ఏర్పడిందని గగ్గోలు పెడుతూ, ప్రజలంతా తిరగబడి, ప్రభుత్వాన్ని కూల్చేయాలని పిలుపునిస్తున్నారన్నారు. అందుకే పెత్తందారులకు నాయకత్వం వహించే టిడిపి, జనసేన పార్టీలను ఓడించి, పేదలు,బడుగుల ఆశాదీపంగా వెలుగొందుతున్న వైయస్సార్‌సీపీ పార్టీని తిరిగి గెలిపించి, పేదల పెన్నిధి, బడుగుల ఆశాజ్యోతి అయిన వైయస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా ప్రతిష్టించుకోవాల్సిన అవసరతను ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలందరి సమాన హక్కుల కోసం,సమాన అవకాశాల కోసం రూపొందించబడ్డ 2019 నాటి ఎన్నికల ప్రణాళికను, 99 శాతం అమలుపరిచి, సామాజిక న్యాయానికి పెద్దపీట వేసి,పథకాలు అమలుపరచడం ద్వారా, ప్రజలందరి మన్ననలు పొందామని,ధైర్యంగా ఈ బస్సు యాత్రలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాల ద్వారా జరిగిన మంచిని తెలియజేసి, తిరిగి వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీని గెలిపించుకుని, మళ్ళీ జగనన్ననే సీఎం గా చేసుకోవలసిన చారిత్రక అవసరతను వివరించేందుకు, బహుజన నాయకులు, కార్యకర్తలు అంతా సమాయత్తం కావాలని నారాయణమూర్తి పిలుపునిచ్చారు.

## విజయవాడ - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

- రాష్ట్రంలో కరువు తాండవిస్తోంది.
- 679 మండలాల్లో 300 పైచిలుకు మండలాలు దుర్భిక్షంగా మారాయి.
- నాగార్జునసాగర్ ఆయకట్టుకు నీళ్లు వచ్చే పరిస్థితి లేదు.
- పట్టిసీమ ద్వారా కృష్ణ డెల్టాకు నిరంధించే పరిస్థితి ఉన్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది.
- 2, 3 పంటలు పండే కృష్ణా డెల్టాకు ఖరీఫ్ సీజన్ లో కూడా నీరందే పరిస్థితులు లేకపోతున్నాయి.
- సీఎం జగన్ కు రైతు, ప్రజా సమస్యలు పట్టడంలేదు
- జైళ్లు, కక్షలు, కోర్టులు తప్ప జగన్ కు ఏమీ పట్టడం లేదు.
- కరువు సమస్యపై అన్ని రాజకీయ పక్షాలతో, రైతు, ప్రజా సంఘాలతో ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నాము.
- పుంగనూరులో తెలుగుదేశం పార్టీ కార్యకర్తను అడ్డుకుని, చొక్కా విప్పించి దౌర్జన్యానికి పాల్పడటాన్ని అందరూ ముక్త కంఠంతో ఖండించాలి.
- మోడీకి జగన్ దత్తపుత్రుడు అని నిర్మల సీతారామన్ చెబుతున్నారు.
- పురంధరేశ్వరి ఏపీ లిక్కర్ స్కాం, ఆర్థిక అవకతవకలపై ఫోరెన్సిక్ ఆడిట్ జరపాలని కేంద్రానికి కంప్లైంట్ ఇచ్చారు.
- ఈ అంశంపై కేంద్రం ఏమి చర్యలు తీసుకుంటుందో, విచారణ జరిపిస్తారో లేదో అమిత్ షా సమాధానం చెప్పాలి.
- బిజెపి, వైసిపి రెండూ కలిసే డ్రామాలు ఆడుతున్నాయి.
- చంద్రబాబు అరెస్టు విషయంలో కూడా మోడీ, అమిత్ షా, జగన్ ఉమ్మడి పాత్ర వుంది.

Need content writers for news website rajadhanivartalu.con call us at 9440662699

# ముగ్గురు గిరిజన మహిళలపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు

- బాధిత గిరిజన మహిళలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల పరిహారం
- గిరిజనులకు ఎస్టీ కమిషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది.
- రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్



**మచిలీపట్నం:** మోపిదేవి మండలం, కే. కొత్తపాలెం గ్రామానికి చెందిన గిరిజన మహిళలపై దాడికి పాల్పడిన వ్యక్తులపై రాష్ట్ర ఎస్టి కమిషన్ చట్టపరమైన చర్యలు తీసుకుని శిక్షిస్తుందని ఆంధ్రప్రదేశ్ ఎస్టి కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ పేర్కొన్నారు.

మంగళవారం మధ్యాహ్నం ఆయన ఇటీవల మోపిదేవి మండలం, కే. కొత్తపాలెం గ్రామంలో భూస్వామి మత్తి రాజచంద్ అనే వ్యక్తి ఇతరులతో కలిసి యానాది సామాజిక వర్గానికి చెందిన ముగ్గురు గిరిజన మహిళలపై దాడికి పాల్పడిన ఘటనలో మచిలీపట్నంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత మహిళలను రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ తో కలిసి బాధితులను పరామర్శించారు. దాడి ఘటన వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అండగా ఉంటుందని బాధితులకు ధైర్యం చెప్పారు. రూ.50 వేల తక్షణ పరిహారం మంజూరు ఉత్తర్వులను బాధితురాలు దుర్గాకు అందజేశారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించే విధంగా చూడాలని వైద్యులు పవన్ కుమార్ కు సూచించారు.

అనంతరం ఆయన ఆసుపత్రి ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ అభం శుభం తెలియని గిరిజన మహిళలపై జరిగిన దాడి హేయమైన చర్య అని, దీనిని రాష్ట్ర ఎస్టీ కమిషన్ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. దాడికి పాల్పడిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టబోమని, తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే కమిషన్ ఆదేశించిదన్నారు.
బాధిత ముగ్గురు మహిళలలో ఒకరైన రాచూరి దుర్గా అనే మైనర్ బాలికను ఇంటికి తీసుకువెళ్లి కులం మతం పేరుతో దాడికి పాల్పడటం ఏ సభ్య సమాజం స్వాగతించదని, ఆమెకు చికిత్స అనంతరం ప్రభుత్వం తరపున అవుట్ సోర్సింగ్ ఉద్యోగం కల్పిస్తుందన్నారు. దీనితో పాటు రాచూరి దుర్గా, కోనేటి పద్మ, తుమ్మా రమణ ముగ్గురు మహిళలకు స్థిరనివాసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని హామీ ఇచ్చారు.

దాడిలో గాయపడిన మహిళలకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షలు చొప్పున పరిహారం జిల్లా కలెక్టర్ వారి ద్వారా అందించనున్నామని, ప్రస్తుతం ఒక్కొక్కరికి రూ.50 వేలు చొప్పున తక్షణ సాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేసిందని, 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఏ ప్రభుత్వాలు చేయని సాహసోపేత నిర్ణయం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్నారని, వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ గిరిజన ముగ్గురు మహిళలపై దాడికి పాల్పడిన బాధ్యులపై తగిన చర్య తీసుకుని బాధితులకు తగిన న్యాయం చేయనున్నట్లు ఆయన తెలిపారు. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు ఏ గిరిజన వ్యక్తికైనా ఎలాంటి ఆపద వచ్చినా కులమత ప్రాంత పార్టీలకతీతంగా ఎస్టీ కమిషన్ అండగా ఉంటుందని చెప్పారు.

బాధితులకు న్యాయం చేయడంలో అలసత్వం ప్రదర్శించడంతో పాటు వారిపై దాడి చేసిన స్థానిక ఎస్సై, మహిళా కానిస్టేబుల్ పై తక్షణమే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని ఈ సందర్భంగా ఆయన కోరారు.

రాష్ట్ర ఎస్సీ కమిషన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ కూలికి వచ్చిన గిరిజన మహిళలపై దాడికి పాల్పడిన భూ యజమాని రాజ చంద్, అతని సోదరి రాధిక, సచివాలయ మహిళా కానిస్టేబుల్, స్థానిక ఎస్సై పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కోరారు. ఎస్సీ ఎస్టీలపై దాడులకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, అట్టివారిని చట్ట ప్రకారం ప్రభుత్వం చర్యలు తీసుకొని శిక్షిస్తుందన్నారు.

జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఫణి ధూర్జటి, రాష్ట్ర క్రిస్టియన్ కార్పొరేషన్ డైరెక్టర్ జక్కుల ఆనందబాబు, జిల్లా యానాది సంఘాల అధ్యక్షులు శ్రీనివాసరావు, వివిధ గిరిజన దళిత సంఘాల నాయకులు తదితరులు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యుల వెంట ఉన్నారు.

# గొర్రెల పెంపకం దారులకు అండగా ఉంటాం

- గొర్రెల పెంపకం దారులకు అండగా ఉంటాం
- తప్పెటగుళ్ళ కళాకారులను ప్రోత్సహిస్తాం
- రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ
- రూ.5కోట్లు రుణం, జెడ్పి నుంచి ఉపకరణాలు పంపిణీ

**విజయనగరం:** గొర్రెలు పెంపకం దారులు వారి వృత్తిని కొనసాగించేందుకు అండగా నిలుస్తామని, తప్పెటగుళ్ళ కళాకారులకు అన్నివిధాలా ప్రోత్సహాన్ని అందిస్తామని, రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ హామీ ఇచ్చారు. జిల్లా పరిషత్ నిధులతో 200 మంది గొర్రెల పెంపకం దారులకు సుమారు రూ.8.21 లక్షలు విలువైన రెయిన్ కోట్లు, టార్చి లైట్లు, కంచె వలలను, రూ.5కోట్ల రుణాలను ఆదివారం పంపిణీ చేశారు.

జెడ్పి సమావేశమందిరంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, డిసిసిబి నుంచి 7 శాతం వడ్డీతో తీసుకున్న ఈ రుణాలను సక్రమంగా, సకాలంలో తిరిగి చెల్లిస్తే, వారికి పావలా వడ్డీ వర్తిస్తుందని చెప్పారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి, సున్నా వడ్డీ వర్తింపజేసేందుకు కూడా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఒక్కో యూనిట్ రూ.1.60 లక్షలతో 20 గొర్రెలు, ఒక గొర్రెపోతును కొనుగోలుకు పెంపకం దారులకు ఈ రుణాలను అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం, బ్యాంకులు అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, గొర్రెల పెంపకందారులు ఆర్థికంగా అభివృద్ది చెందాలని మంత్రి కోరారు. తప్పెటగుళ్ళ అన్నది గొప్ప కళ అని, ముఖ్యంగా యాదవ కులస్తులే ఎక్కువగా ఈ కళలో నిష్ణాతులుగా ఉన్నారని అన్నారు. వారి కళను ప్రదర్శించేందుకు అవసరమైన పరికరాలను, కళాకారులకు ప్రోత్సాహాన్ని అందించేందుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ, జిల్లాలో గొర్రెల పెంపకం దారుల సంక్షేమానికి ఆ సంఘం అధ్యక్షులు మన్యాల కృష్ణ ఎంతగానో కృషి చేస్తున్నారని అభినందించారు. గొర్రెల పెంపకం దారులు ఆర్థికంగా బలోపేతం కావడానికి, పెంచుతున్న జీవాల సంరక్షణకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని చెప్పారు. కులవృత్తులను నమ్ముకున్నవారికి ముఖ్యమంత్రి వెన్నుదన్నుగా నిలుస్తూ, పూర్తి పారదర్శకంగా, అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డికి గొర్రెల పెంపకం దారులంతా అండగా నిలవాలని కోలగట్ల కోరారు.

జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, గొర్రెల పెంపకం దారుల దయనీయ పరిస్థితులను గుర్తించి, మంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశాల మేరకు వారి సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దీనిలో భాగంగా 50 శాతం సబ్సిడీపై టార్చ్ లైట్లు, వలలను, 75 శాతం సబ్సిడీపై రెయిన్ కోట్లును 200 మందికి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇది కాకుండా జిల్లా సహకార బ్యాంకు నుంచి సుమారు రూ.5కోట్లు విలువైన రుణాలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఈ రుణాలను సక్రమంగా చెల్లిస్తే, ఎంత మొత్తమయినా రుణాన్ని ఇచ్చేందుకు బ్యాంకు సిద్దంగా ఉందని తెలిపారు. ఇంకా గొర్రెల పెంపకం దారుల్లో అర్హులు మిగిలిపోతే, వారికి కూడా ఉపకరణాలు, రుణాలను అందజేస్తామని ఛైర్మన్ అన్నారు.

కార్యక్రమంలో గొర్రెల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షులు మన్యాల కృష్ణ, ఇతర నాయకులు, జెడ్పి సిఇఓ కె.రాజ్‌కుమార్, పశు సంవర్ధకశాఖ జెడి డాక్టర్ ఎ.విశ్వేశ్వర్రావు, డిడి వైవి రమణ, డిసిసిబి సిఇఓ జనార్ధన్, జెడ్పి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు లేకుండా తొలిసారి తిరుమల వెళ్ళా

- ఈ ప్రయాణం భారంగా ఉంది – నారా భువనేశ్వరి భావోద్వేగ ట్వీట్
- దేవుడి దయతో నిజం గెలుస్తుంది అని న్నమ్ముతున్నా: భువనేశ్వరి

**నా భర్త చంద్రబాబు నాయుడు లేకుండా తొలిసారి తిరుమల వెళ్ళాను. ఎప్పుడూ కుటుంబ సభ్యులతో ఊరు వచ్చే నేను అయన జైల్లో ఉన్న కారణంగా ఈరోజు ఒంటరిగా నారావారిపల్లె వెళ్ళాను. ఈ ప్రయాణం నాకు ఎంతో బాధ కలిగించింది. ప్రతి నిమిషం భారంగా గడిచింది. ఆ ఏడుకొండల వాడి దయతో, మా ఊరు నాగాలమ్మ తల్లి కృపతో, ప్రజల మద్దతుతో నిజం గెలుస్తుందని నమ్ముతున్నాను. దీనిలో భాగంగా చంద్రగిరిలో రేపు తొలి అడుగు వేస్తున్నాను.**

rajadhanivartalu.com

# నారా భువనేశ్వరి "నిజం గెలవాలి" కార్యక్రమం

- నారా భువనేశ్వరి "నిజం గెలవాలి" కార్యక్రమం
- చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తిలలో మూడు రోజుల పాటు పర్యటన
- చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక మరణించిన వారి కుటుంబాలకు భువనేశ్వరి పరామర్శ

నారావారిపల్లి: టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి బుధవారం నుండి నిజం గెలవాలి కార్యక్రమంలో పాల్గొననున్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై పోరాటంలో భాగంగా ఆమె ఈ కార్యక్రమం చేపట్టారు. చంద్రబాబుపై రాజకీయ కక్ష సాధింపుతోనే కేసు పెట్టారని, అసత్య ఆరోపణలతో జైల్లో పెట్టారనే విషయాన్ని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లి పోరాటాన్ని ఉధృతం చేసేందుకు నిజం గెలవాలి పేరిట కార్యక్రమాన్ని చేపట్టారు. నేటికి 46 రోజులుగా జైల్లో ఉంటున్న చంద్రబాబుకు మద్ధతుగా రోడ్డెక్కిన ప్రజలకు, ఆయా వర్గాల వారికి ఆమె ధన్యవాదాలు తెలుపనున్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక మరణించిన వారి కుటుంబాలను నారా భువనేశ్వరి పరామర్శిస్తారు. కుటుంబ సభ్యులను కోల్పోయిన వారికి ధైర్యం చెప్పడంతో పాటు అండగా ఉంటామంటూ భరోసా ఇవ్వనున్నారు. తొలిరోజైన బుధవారం చంద్రగిరి నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో భువనేశ్వరి పాల్గొంటారు. చంద్రబాబు అక్రమ అరెస్టుతో ఆవేదన చెంది పాకాల మండలం, నేంద్రగుంట గ్రామానికి చెందిన కె.చిన్నబ్బ సెప్టెంబర్ 25న, చంద్రగిరికి చెందిన ఎ.ప్రవీణ్ రెడ్డి ఈ నెల 17న ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబాలను భువనేశ్వరి రేపు పరామర్శిస్తారు. పరామర్శ అనంతరం చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ అగరాలలో చేపట్టిన "నిజం గెలవాలి" కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు భాగస్వాములు కానున్నారు. అలాగే గురువారం తిరుపతి, శుక్రవారం శ్రీకాళ హస్తి నియోజకవర్గాల్లో నిజం గెలవాలి కార్యక్రమంలో పాల్గొంటారు. శ్రీకాళ హస్తిలో పలు కుటుంబాలను భువనేశ్వరి పరామర్శిస్తారు.

# భువనేశ్వరి 'నిజం గెలవాలి' యాత్ర

- భువనేశ్వరి 'నిజం గెలవాలి' యాత్ర
- భువనేశ్వరి 'నిజం గెలవాలి' యాత్రకు భద్రతకై 21న డీజీపీకి మెయిల్ చేస్తే, యాత్ర గురించి సమాచారం లేదనడం శోచనీయం
- నారా భువనేశ్వరి గారి 'నిజం గెలవాలి' యాత్రకు భద్రత కల్పించాలి
- అధర్మంగా తన భర్తను అరెస్టు చేసినందుకే ఈ నిజం గెలవాలి యాత్ర
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

**మంగళగిరి:** భువనేశ్వరి గారి 'నిజం గెలవాలి' యాత్రకు భద్రతకై 21న డీజీపీకి మెయిల్ చేస్తే, యాత్ర గురించి సమాచారం లేదనడం శోచనీయమని, నారా భువనేశ్వరి గారి 'నిజం గెలవాలి' యాత్రకు భద్రత కల్పించాలని, అధర్మంగా తన భర్తను అరెస్టు చేసినందుకే ఈ నిజం గెలవాలి యాత్ర అంటూ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య పేర్కొన్నారు.
డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి ఇటీవల అబద్ధాలు ఎక్కువగా మాట్లాడుతున్నారు. ఆయన అభద్రతా భావంతో ఉన్నట్లు కనిపిస్తోంది. జగన్ అంటే డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డికి ఎందుకంత భయమో అర్థం కావడంలేదు. నారా భువనేశ్వరి గారు 'నిజం గెలవాలి' అని యాత్ర నిర్వహిస్తున్నట్లు, భద్రత కావాలని అక్టోబర్ 21 వ తేదీన లెటర్ మెయిల్ చేశాను. నేను ఆయనకు 21న నేను మెయిల్ చేస్తే, ఆయన 23వ తేదీన నాకు ఆమె యాత్ర గురించి సమాచారం లేదని చెప్పడం శోచనీయం. రాజేంద్రనాథ్ రెడ్డికి వచ్చే మెయిల్స్ తనే స్వయంగా చూస్తారా? లేక సజ్జల రామకృష్ణారెడ్డి చూస్తారా?

**జగన్, సజ్జల గార్ల చేతుల్లో డీజీపీ ఆటబొమ్మగా మారారా?**

జగన్, సజ్జల గార్ల చేతుల్లో డీజీపీ ఆటబొమ్మగా మారారా?అనే అనుమానం కలుగుతోంది. భువనేశ్వరిగారి యాత్ర ఉన్నట్లు అక్టోబర్ 21 వ తేదీన మెయిల్ పంపినప్పటికి నోటీసుకు రాలేదు, నాకు తెలియదు, మమ్మల్ని ఎవరూ సెక్యూరిటీ అడగలేదనడం పచ్చి అబద్ధం.
మళ్లీ ఇంకో లెటర్ రాస్తున్నాను. ఈ లెటర్ తోనైనా భద్రత కల్పించాలి. భువనేశ్వరి గారు ఏరోజూ బయటికి రాని సాధ్వి. ఆమె తన భర్తకు అన్యాయం జరిగడంతో బయటికి వచ్చారు. చంద్రబాబుపై తప్పుడు కేసు బనాయించి రాజమండ్రి సెంట్రల్ జైల్లో పెట్టడంతో భాధపడి ఆమె బయటికి వచ్చారు. నిజాన్ని గెలిపించండని కోరుతూ భువనేశ్వరి గారు బయటికి వస్తున్నారు. నిజాన్ని గెలిపించాలనే సంకల్పంతో ఆమె ఈ యాత్రకు పూనుకున్నారు. సెక్యూరిటీ అరెంజ్ మెంట్ ఏర్పాటు చేయండని మరోసారి కోరుతున్నాను.

**రాష్ట్రంలో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోంది**

మానవ హక్కుల ఉల్లంఘనలో మన రాష్ట్రం బీహార్ ను మించిపోయింది. రాష్ట్రంలో మానవ హక్కులకు అడుగడుగునా భంగం కలుగుతోంది. మానవ హక్కుల్ని జగన్ ప్రభుత్వం కాలరాస్తోంది. రాష్ట్రంలో మానవ హక్కులు రాష్ట్రంలో లేవు. రాజ్యంగం ఇక్కడ ధిక్కరించబడింది. రాజ్యాంగ పరంగా పౌరులకు రావాల్సిన హక్కుల్ని ఈ జగన్ ప్రభుత్వం పాదాల కింద అణచివేస్తోంది. అందుకే రాష్ట్రంలో ఎక్కడెక్కడ మానవ హక్కులకు భంగం కలిగిందో జాతీయ మానవ హక్కుల కమిషన్ ఛైర్ పర్సన్ అరుణ్ మిశ్రా గారికి టీడీపీ ఎంపీ కనకమేడల గారు రిపోర్టు ఇచ్చారు. రాష్ట్రంలో రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వం నడవడంలేదని మిశ్రా దృష్టికి తీసుకెళ్లారు.

**మనం భారతదేశంలో ఉన్నామా? లేక ఇస్లామిక్ దేశంలో ఉన్నామా?**

ఈ ఊరివాడు ఆ ఊరు వెళ్లడానికి కూడా ఆంక్షలా?. ఈ జిల్లావాడు ఆ జిల్లాకు వెళ్లకూడదా? ఏమిటి ఈ అడ్డంకులు? పుంగనూరు ఏరియా ఏమైనా పెద్దిరెడ్డి జాగీరా? శ్రీకాకుళం నుంచి పుంగనూరు మీదుగా కుప్పం కు సైకిల్ యాత్ర చేస్తుంటే అడ్డుకోవడం తగదు. రైడీతో దాడి చేయించడమా? పుంగనూరు ఎస్పీ నంగనాచిలా మాట్లాడుతున్నారు. ఈయన రౌడీలా వ్యవహరిస్తున్నారు. సుమోటోగా కేసు నమోదు చేశాం, చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇవా చర్యలు? రాజ్యాంగాన్ని ధిక్కరించే అధికారం మీకెవరిచ్చారు? జిల్లా ఎస్పీ రిషాంత్ రెడ్డి తలుపు చెక్కతో టీడీపీని, తమలపాకుతో వైసీపీని కొట్టి ఇద్దరినీ కొట్టానని చెబుతున్నారు. ఎస్పీ యాక్షన్ ను మేం గర్హిస్తున్నాం, ఖండిస్తున్నాం. శాంతి భద్రతలను కాపాడటంలో జిల్లా ఎస్పీ ఫెయిల్ అయ్యారు. జిల్లా ఎస్పీ రిషాంత్ రెడ్డి ఎన్నికల వరకు చిత్తూరు జిల్లాలో ఉంటే శాంతి భద్రతలు కాపాడలేదు.

**డీజీపీగా బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు గడిచినా టీడీపీ వారిని ఆయన ఆఫీసుకు రానివ్వలేదు**

రాజేంద్రనాథరెడ్డి డీజీపీగా బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు గడిచినా టీడీపీ వారిని ఆయన ఆఫీసుకు ఏనాడు రానివ్వలేదు. ఒక్క రెప్రజెంటేషన్ కూడా తీసుకోలేదు. నేను 21న లెటర్ రాస్తే లెటర్ రాలేదనడమేమిటి? డీజీపీ రాష్ట్రానికి కాదు, ప్రజలకు కాదు కేవలం వైసీపీకి మాత్రమే పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. డీజీపీపై డీఓపీకి కంప్లైంట్ చేస్తాం. ఈ విధానాన్ని డీజీపీ మానుకోవాలి. అధర్మంగా తన భర్తను అరెస్టు చేయడంతో చలించి నారా భువనేశ్వరి గారు 'నిజం గెలవాలి' యాత్రకు సిద్ధమయ్యారు. ఆమె యాత్రకు భద్రత కల్పించాలి.

**రోజా మంత్రి అయినప్పటి నుంచి ఆమె ప్రవర్తన వెకిలిగా ఉంటోంది**

రోజా హావ భావాలు, ఆమె వ్యవహార శైలి, ఆమె నవ్వు, ఆమె చేష్టలు వెకిలిగా ఉంటున్నాయి. రోజా మాట్లాడే తీరు జుగుప్సాకరంగా ఉంటోంది. విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు కుమార్తె, 14 సంవత్సరాలు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన మా అధినేత చంద్రబాబునాయుడు గారి భార్య గురించి హేళనగా మాట్లాడారు. భువనేశ్వరి కాలి గోటికి కూడా రోజా సరితూగలేరు. నారా భువనేశ్వరి గా ఎన్నడూ కూడా ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనలేదు.

# పసుపు చొక్కా చూసినా భయపడుతున్నారు

- చంద్రబాబు రాసిన లేఖపై విచారణ చేయిస్తారుగానీ పుంగనూరులో బీసీలపై జరిగిన దాడులపై విచారణ చేయరు
- చంద్రబాబు, లోకేష్ లను చూస్తే భయపడే జగన్.. ఇప్పుడు పసుపు చొక్కా చూసినా భయపడుతున్నారు
- మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

**మంగళగిరి:** చంద్రబాబు రాసిన లేఖపై విచారణ చేయిస్తారుగానీ పుంగనూరులో బీసీలపై జరిగిన దాడులపై విచారణ చేయరని, చంద్రబాబు, లోకేష్ లను చూస్తే భయపడే జగన్.. ఇప్పుడు పసుపు చొక్కా చూసినా భయపడుతున్నారని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.
రాష్ట్రంలో జగన్ నాయకత్వంలో సామాన్య ప్రజలు వేరే ప్రాంతానికి వెళ్లాలన్నా భయపడుతున్నారు. వీసాలు తీసుకెళ్లాలనే విధంగా పరిస్థితి ఉంది. మొన్న పుంగనూరు లో జరిగిన సంఘటనను బట్టి ఈ విషయం నిర్ధారణ అవుతోంది. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా? లేక ఒక నియంత పాలనలో ఉన్నామా అనే అనుమానం కలుగుతోంది. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన కొందరు సైకిల్ యాత్రగా వెళ్తుంటే పుంగనూరులో పుంగనూరులో వారికి అవమానం జరిగింది. బట్టలూడదీసి కొట్టారు. ఈ ఏరియాకు రావటానికి మీరెవరని చెప్పి దాడి చేశారు. అసలు ఎటు వెళ్తోంది ఈ రాష్ట్రం?. పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైంది. పుంగనూరును ఏమైనా రిజర్వ్ జోన్ లో పెట్టారా? పుంగనూరు ఏమైనా పెద్దిరెడ్డి జాగీరా? అనుమతులు తీసుకొని రావాలా? ఈ వైసీపీ నాయకులకు బీసీలంటే ఎందుకంత చులకనా? పుంగనూరులో బీసీలపై జరిగిన దాడి విషయంలో డీజీపీ ఇంతవరకు స్పందించలేదు. పుంగనూరులో నడిరోడ్డుమీద బట్టలూడదీసి కొట్టారు. ఉత్తరాంధ్రకు చెందిన బీసీ వర్గాలు వస్తే చేసిన అవమానం అంతా ఇంతా కాదు. ఈ సంఘటన పట్ల డీజీపీ బాధ్యత వహించాలి. చంద్రబాబుగారు రాసిన లేఖపై నిమిషాల్లో విచారణ చేసి చట్టరీత్యా శిక్షిస్తారంటున్నారు. చంద్రబాబు, లోకేష్ లను చూస్తే భయపడే జగన్ ఇప్పుడు పసుపు రంగు చూసినా భయపడుతున్నాడు. వైసీపీని గద్దె దించడమే లక్ష్యంగా ప్రజలు ఎదురుచూస్తున్నారు. రాష్ట్రానికి ఏం చేశారని వైసీపీ నాయకులు సామాజిక బస్సు యాత్రలు చేస్తున్నారు.
బీసీలు, ఎస్సీలు, ఎస్టీల శవాలపై మీరు బస్సు యాత్ర చేస్తారా? వందలాది మందిని పొట్టన పెట్టుకున్నారు. వేలాదిమందిపై అక్రమ కేసులు పెట్టించి జైళ్లల్లో పెట్టించారు. తోట చంద్రయ్యను నడిరోడ్డుపై కోడిని కోసినట్లు పీక కోశారు. రాయలసీమలో బీసీ సోదరులను అవమానపరుస్తున్నారు. ఏ రకంగా సామాజిక న్యాయం చేస్తారు? నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు అంటారు వారికి ఇంతవరకు ఏం చేశారు?. వారి బతుకులు రోడ్డుపాలయ్యాయి. ఏ రంగంలో చూసినా మీ సామాజిక వర్గంవారే ఉన్నారు. వాళ్ల పదవుల కోసం దళితుల జీవితాలను మీ కాళ్ల కింద పెట్టాల్సి వస్తోంది. గతంలో వైసీపీ చేసిన బస్సు యాత్రల్లో జనాలు లేక, రికార్డు డ్యాన్సులు పెట్టుకొని జనాన్ని రప్పించుకున్నారు.

**బీసీ సబ్ ప్లాన్ నిధులు ఏమయ్యాయి? బీసీ, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఏమయ్యాయి?**

ఈ నాలుగున్నర సంవత్సరాల్లో ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు. ఎస్సీ సోదరులకు చెందిన అసైన్డ్ భూములు లాక్కున్నారు. బీసీలకు గత ప్రభుత్వాలు ఇచ్చిన భూములు బలవంతంగా మీ అధికారులను పెట్టి లాక్కున్నారు. వైసీపీ నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసుకొని కోట్లు గడిస్తున్నారు. పేదలకు భూములు లేకుండా చేసి సామాజిక న్యాయమంటారా? లక్షా 14 వేల కోట్ల రూపాయలు ఈ రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాల పేరుతో దోపిడీ చేశారు. బ్యాంకుల నుండి రూ. 10 లక్షల కోట్ల అప్పులు చేశారు. ఏ కుటుంబం అభివృద్ధి లోకి వచ్చిందో చెప్పాలి. టీడీపీ హయాంలో అంబేద్కర్ భవన్ బీసీ భవన్, ఎస్సీ భవన్ లు కట్టాం. వాటన్నింటిని వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది వైసీపీ బస్సు యాత్రను ప్రజలు అడ్డగిస్తారు. ఈ రాష్ట్రాన్ని తిరిగి మళ్లీ పునరుద్ధరించాల్సిన అవసరముంది. అందరి మంచి కోరే, అందరి బాగు కాంక్షించే నాయకులను ఎన్నుకోవాలి.

## సైకో పోవాలి ప్లకార్డుల దహనం

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా నారా చంద్రబాబు నాయుడు పైన అక్రమ కేసులను ఖండిస్తూ జరిగిన అన్యాయానికి నిరసనగా గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో యువనేత నారా లోకేష్ ఆదేశాల మేరకు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ తెలుగుదేశం పార్టీ , తెలుగుయువత నాయకులతో కలిసి విజయదశమి సందర్భంగా "దేశం చేస్తుంది రావణ దహనం – మనం చేద్దాం జగనసుర దహనం " పేరుతో భారీ రావణ జగణాసుర కటౌట్ దహనం , సైకో పోవాలి ప్లకార్డుల దహనం కార్యక్రమం నిర్వహించారు .

For ads call
94406 62699
rajadhanivartalu.com

S RICE TRADERS
Vijayawada
9849741984

## RAJADHNI CLASSFIED Ad. Call
9440662699, www.rajadhanivartalu.com

- విట్ యూనివర్సిటీ, ఏపీ
  ఐనవోలు
  0863-2370444

- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ , మంగళగిరి 08645-230101

- ఎయిమ్స్ హాస్పిటల్
  మంగళగిరి
  94930657

- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ
  నీరుకొండ
  0863-2429299

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ,
  గుంటూరు
  0863-2119726

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ
  స్పెషాలిటీ హాస్పటల్
  డా.యం.ఎ. రెహమాన్
  విజయవాడ
  0866-2475087

- చింతలూరు ఆయుర్వేదం
  డాక్టర్ డి.విశ్వనాథ్
  9032990138

- డా. రహీమ్ బాషా
  హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
  మందడం
  87902 27564

- శాస్త్రి బామ్ ఆయుర్
  మంగళగిరి
  7999959999

- రవికాంత్
  ఐటీ కన్సల్టింగ్
  9908188454

- వీడియో షూటింగ్
  హరీష్
  9666643567

- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్
  నవీన్
  6305479394

- గాలిసా రియల్ ఎస్టేట్
  అమరావతి
  7288851163

- మధు గ్రాఫిక్స్ డిజైనర్
  హైదరాబాద్
  6303728907

- ఈకామర్స్ కన్సల్టింగ్
  నవీన్
  9008640610

- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్
  అసోసియేషన్
  9394139239
  8143444459

- ఎల్రక్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్
  మంగళగిరి
  0866-2466675

- ఐవిస్ ఇ-సర్వీలియన్సు
  కంపెనీ
  మంగళగిరి
  040-40038590

- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్
  తాడేపల్లి
  8004252422

- చైతన్య జి.జి బ్యాంక్
  రాయపూడి
  గుంటూరు జిల్లా
  08645-244266

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల
  పరస్పర సహాయ సహకార
  గృహనిర్మాణ సంఘం
  0866-2452129

- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్
  తాడేపల్లి
  0863-2340678

- యూ యస్ ఎ
  స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్కు
  001-2489965595

- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్
  మంగళగిరి
  9959308664

- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్
  మంగళగిరి
  08645-234002

- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు
  మంగళగిరి
  789998999

- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి
  దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి
  సంఘం లిమిటెడ్
  08645-275239

- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్
  మంగళగిరి
  994860855

- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్
  7793903754
  digitalexponents.in

- నాని స్వీట్స్
  మంగళగిరి
  8374220220
  9989229799

- అయ్యూబ్ బిర్యానీ హౌస్
  ఇబ్రహీంపట్నం
  9502727306

- ఇమ్మానుయేల్ చర్చ్
  ఐనవోలు
  9866777439

- రామయ్య చారిటబుల్ ట్రస్ట్
  ప్రెసిడెంట్ చి.రమేష్
  మంగళగిరి
  0863-999999

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్)
  ఫోన్: 9100669324

- జానీ మ్యారేజ్ లింక్స్
  విజయవాడ
  985394613

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం
  0891-2763332

- జ్ఞాననందం
  ఐనవోలు చర్చ్
  8790878542

- Centuriaon University
  Rollavaka , AP
  9840015963

- NOVOTEL
  VIJAYAWADA
  0866-6688999

- Crystal Constructions GAted Community, NRI Hospital Road, Srinivasam Apartment, Mangalagiri
  9440662699

- అరవింద స్కూల్
  వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్
  మంగళగిరి
  08645-246878

- SPRITS Colleges
  Kadapa
  9848664650

- Sri Venkateswara panbrokers
  Guntur
  0863-2228628

- Bismilla Biryani Point
  Tadepalli
  6300096288

- VIVA School
  Nambur
  0866 668 8999

- K. Satyanarayana Murthy
  Advocate
  High Court of AP
  9849332679

- Adarsha Educational Society
  Visakhapatnam
  0891-287 4605

- Sri Sivanath Ayurvedic Clinic
  Vijayawada
  09440 162256

- Khaleel Bhai Family Restaurent
  Guntur
  855087555

- Hotel Ilapuram
  Vijayawada
  0866-2575251

- IVY Overseas
  Vijayawada
  73375 55680

- AICA Events
  9133133688

- Lemontree Premier
  Vijayawada
  0866-6919999

- Manipal Hospitals
  Vijayawada
  0866-2469700

- Christian Rights Protection Service of India
  Vijayawada
  79897 88645

- REDEFINE HR
  CHENNAI
  9440 63553

- Eurekha Child
  An AID India Initiative
  Chennai
  89398 20480

- Rushad Opticals
  Mangalagiri
  99667 87654

- Madeena Trading Company
  Vijayawada
  9000628426

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan